## ఆరవ పాఠం — الدرس السادس

### స్నానం — الغسل

గుస్ల్ అంటే పరిశుభ్రత పొందే ఉద్దేశ్యం (నియ్యత్)తో పూర్తి శరీరంపై నీళ్ళు పోసుకొనుట. అయితే గుస్ల్ సహీ అగుటకు పుక్కిలించడం, ముక్కులో నీళ్ళు ఎక్కించడంతో పాటు (శరీరంలో ఏ కొంత భాగం కూడా పొడిగా ఉండకుండా) పూర్తి శరీరాన్ని తడుపుట తప్పనిసరి. (దాని వివరణ ఇది: ముందు మర్మాంగ భాగాన్ని శుభ్రపరుచుకోవాలి. పిదప నమాజుకు చేయునటువంటి వుజూ చేయాలి. మళ్ళీ పూర్తి శరీరము పై నీళ్ళు పోసుకొని మంచిగా స్నానం చేయాలి).

### స్నానం విధియగుటకు 5 కారణాలు — يجب الغسل لأمور خمسة

1) స్త్రీలకు గానీ పురుషులకు గానీ నిద్రలో ఉన్నా లేక మేల్కొని ఉన్నా కామము (షహ్వాత్)తో 'మనీ' ఉబికిపడుటు.

కామము లేకుండా ఏదైనా వ్యాధి, లేదా విపరీతమైన చలి కారణంగా వెలువడితే గుస్ల్ విధి కాదు. అలాగే స్థలనమైనట్లు కలగని 'మనీ' లేదా దాని మర్కలేమీ చూడకుంటే గుస్ల్ విధి కాదు. ఎప్పుడు 'మనీ' లేక దాని మర్కలు కనబడునో అప్పుడే గుస్ల్ విధి యగును. స్థలమైనట్లు అతనికి గుర్తు లేకున్నా పరవాలేదు.

2- మర్మాంగాల కలయిక. అంటే భర్త మర్మాంగము భార్య మర్మాంగంలో ప్రవేశించినప్పుడు వీర్యము పడకపోయినా స్నానం చేయుట విధియగును.

3- రుతు స్రావం, ప్రసవ స్రావం ముగిసిన తరువాత గుస్ల్ విధియగును.

4- శవానికి గుస్ల్ చేయించడం విధిగా ఉంది.

5- ఇస్లాం స్వీకరించిన అవిశ్వాసి గుస్ల్ చేయడం విధిగా ఉంది.

### జునుబీపై నిషిద్ధమున్న విషయాలు — ما يحرم على الجنب

స్వప్నస్థలనం వల్ల, లేదా భార్యభర్తల సంభోగం కారణంగా అశుద్ధతకు లోనయిన వ్యక్తిని 'జునుబీ' అంటారు.

1- నమాజ్.

2- తవాఫ్.

3- దివ్య ఖుర్ఆనును ఏ అడ్డు లేకుండా ముట్టుకోవడం, మెల్లగ, శబ్దముగా, చూసీ, చూడక ఏ స్థితిలోగాని చదవడం నిశిద్ధం.

4- మస్జిదులో నిలవడం. కాని మస్జిదులో నుండి దాటి పోవడంలో తప్పేమీ లేదు. మస్జిదులో నిలువవలసే గత్యంతర పరిస్థితి ఏర్పడినప్పుడు వుజూ చేసుకున్నా (మలినము కొంత వరకు తగ్గును, కనుక అది) సరిపోవును.